మానిసిసింగమై • గూనిచిట్టి
పొట్టివై జడదారి • పట్టివై రెండవై
నాగెలుజారివై ఁజాగుకాలు
కేలులేకనుగ్రాలుకే • ల్గలవాడవై
పారుడవై బుట్టిఁపంచయజ్ఞ
జపతపోవ్రతదానఁశాస్త్రవేదపురాణ
విప్రగోసీనులఁవెతలుమాన్పి

గీ. బ్రోచితివినాఁడు నేడునాఁపూర్వకర్మ
ఫలముగాఁబోలు మొరబెట్ట • బలుకవహహ

బుధజనోల్లాసఆచంటపురనివాస
భక్తజనపాలమదనగోపాలబాల. ౭

సీ. మత్స్యకూర్మవరాహమనుజపంచాస్యవా
మనరామరామరామముఖబౌద్ధ
కల్కిప్రముఖులుయజ్ఞగురుదత్తాత్రేయ
వృషభహైన్యధృతవీతివదన
నారాయణద్వీపనాధరక్షకహంస
ధన్వంతరివ్యాసమన్వనేక
తనువులుధరియించిధర్మభూసురవేద
దీనతాపసయాగదివిజబాధ

గీ. లణచితివిగాదునేడెందుగుణముజనియె
భక్తులనుదుర్జనులబాధబరుపగాను
బుధజనోల్లాసఆచంటపురనివాస
భక్తజనపాలమదనగోపాలబాల 8

సీ. కదలికరళ్ళరాయిడినిగీడ్వఁడఖండ
నావచుట్టునుజగన్నాధుజుట్టి
వైవస్వతునిమునివరులసర్వౌషధీ
చయములనందునసంఘటించి
మగమీనరూపునమగటిమివాటించి
మున్నీటిపెన్నీటఁమునుగకుండ

పాలదిండిగమిజోదుఁబోకాచిఁజ్జలువు
ముదుకనికామ్నాయుఁములనొసంగి

గీ. వామదేవముఖామరఁవరులుచెలగి
వినుతియొనరింపవెలసినఁవేల్పుశివ
బుధజనోల్లాసఆచంటఁపురనివాస
భక్తజనపాలమదనగోఁపాలబాల. 80

సీ. మందరాహార్యముఁమంథానముగనహి
తాడుగాగీర్వాణఁదైత్యవరులు
అమృతసంపాదనాఁయత్తచిత్తంబుల
పాలవెల్లిమదించుఁబైలఁశైల
మంబుధిబుడబుడఁమనిమున్గగనివగ
గూరుడెందంబులఁగొందలమున
బాపురేగోవిందఁపద్మనాభముకుంద
తాపహాయంచువచించిఁతరినికూర్మ

గీ. మూర్తితరిగొండవీపునఁమోచినట్టి
భక్తవాత్సల్యమెంతనిఁబ్రస్తుతింతు
బుధజనోల్లాసఆచంటఁపురనివాస
భక్తజనపాలమదనగోఁపాలబాల. 81

సీ. తపనీయనేత్రనఁక్తంచరుడుకువడి
భూతధాత్రినిగొనిఁప్రోదిసేయ

నిర్మగ్నముగ జేయ నీవు యజ్ఞవరాహ
రూపంబునను వాని రూపుమాపి
సగిరికాననసరిత్సాగరద్వీపగా
దంష్ట్రాగ్రమునపై ధరణినెత్తి
రోదసీకుహరంబు భేదిల్ల ఘుర్ఘుర
ధ్వానవినిర్భిన్న దైత్యభీరు

గీ. గర్భగోళుడవై పద్మగర్భముఖ్య
దేవతావలి నేలిన దిట్టవీవె
బుధజనోల్లాస ఆచంటపురనివాస
భక్తజనపాల మదనగోపాలబాల 8

సీ. ప్రలయకాలోత్తాల భయదమహాకాల
ఫాలచక్షుఃకీలీ పాలిఖోటి
ఘోరామిఁ జూపెడు పోడిమి చేడిమి
గల్గుమంటలు వంటఁ గంటనడర
పటుసభాస్తంభంబు పటపటపగులుమా
నవమృగేంద్రాకృతి నవతరించి
ఖరకరనఖరాళి కనకకశిపుఁజించి
తత్తనూజుని కృపాతంత్రదృష్టి

గీ. గాంచికిన్నరగంధర్వ గరుడయక్ష
విభులనుతిగన్న నిన్ను భావింపదరమె

బుధజనోల్లాసఆచంటపురనివాస
భక్తజనపాలమదనగోపాలబాల 89

సీ. అడవులనిడుములఁ బడువేల్పువారఁ గావ
నదితిగర్భంబున నవతరించి
బిలిబిలినుడుగులఁ జిడిముడినడలను
వడుగువై బలియజ్ఞవాటి కరగి
యవని మూఁడడుగులు యాచించి దివిభువి
యడుగుల రెంటిని నాక్రమించి
మూఁడవయడుగిడఁ జూడఁగా నచ్చోటు
యాతనితల నిడి యడుగుకణచి

గీ. యెలమి సామ్రాజ్యమింద్రున కిచ్చినట్టి
ఘనత్రివిక్రము నిన్ను నే గణుతి జేతు
బుధజనోల్లాసఆచంటపురనివాస
భక్తజనపాలమదనగోపాలబాల. 90

సీ. భార్గవాన్వయదుగ్ధపాథోధివిధుఁడైన
జమదగ్నిమౌనికి జననమంది
తతకఠోరకుఠారధారను త్రిస్సప్త
కృత్వము క్షితిపాలి గేలిఁగూల్చి
తద్రుధిరోదారతటినీపయఃపూర
కృతపితృతర్పణక్రియల వెలసి

విశ్వవిశ్వంభరాంవిశ్రాణనప్రీత
భూదేవతానుతపూతకీర్తి

గీ. దిశలువెలుఁగొందభృగునామదివ్యనామ
మెలమిఁబూనిన దేవుఁడవీవెకావె
బుధజనోల్లాసఆచంటపురనివాస
భక్తజనపాలమదనగోపాలబాల

సీ. దశరథసుతుఁడవై దాటకిమర్దించి
బాసలోల్దారనోరుపనియొనర్చి
గట్టువిల్తునివిల్లుఖండించిమైథిలి
గైకొనిజనకాజ్ఞకానకేగి
ఖరుఁడాదియగునిశాచరులనుదున్మాడి
వనజాప్తసుతుఁగూడివాలిఁగూల్చి
కడలికడంకబోకార్చిసేతువుగట్టి
దశముఖుఁబొలియించితదనుజునకు

గీ. లంకదయచేసిజానకీలలనఁగూడి
వేలుఁపదకొండువర్షముల్ వేలితౌర
బుధజనోల్లాసఆచంటపురనివాస
భక్తజనపాలమదనగోపాలబాల. 9

సీ. ఘోరమాగఁగలేకగోరూపమురధర
సరసిజాసనముఖసురలతోడ

పాలవెల్లికి జని ప్రార్థింప దేవకీ
గర్భశుక్తికి ముక్తికంబనంగ
జనియించి కృష్ణుండు సహజుఁడు గా రోహి
ణికిబుట్టి దనుజుల నీరుజేసి
కాళింది భేదించి కరిపురి దెమలించి
రేవతీరమణిబరిగ్రహించి

గీ. బలుఁడనంగను విఖ్యాతిఁ బ్రబలి భూమి
భారముడిపినబలరామ ప్రభులలామ
బుధజనోల్లాస ఆచంటపురనివాస
భక్తజనపాల మదనగోపాల బాల. ౯

సీ. పురనిశాచరులల్క సురల బాధింపంగ
గనికనికరమున కమలమిత్ర
శశిను మేరుశృతి చతురాననానంత
సర్వంసహాచక్ర చాపవాహ
సారథిజ్యాలతాస్యందనములుగాన
ఘటియించి నీవు మార్గణత మించి
హరునిచే త్రిపురదైత్యావళి మడియించి
బుద్ధావతారవిస్ఫురణ బరగి

గీ. నిర్జరావళి నేలినిర్నిద్రకీర్తి
నాథ నెలకొంటివౌ జగన్నాథమందు

బుధజనోల్లాస ఆచంట పురనివాస
భక్త జనపాల మదనగోపాల బాల. ౯

సీ. తామ్రపర్ణీతీర ధరశేంబళంబను
పురవరంబున నతి పుణ్యుడైన
విష్ణుయశుండను విప్రునకుదయించి
కల్కియన్పేర విఖ్యాతిగాంచి
సజ్జనావనధుర్య శౌర్య తేజీనెక్కి
కరమున మండలాగ్రము చెలంగ
కలిసమేధిత పాపకర్ము డామ్లేచ్ఛుల
ససుత బాంధవముగ సంహరించి

గీ. సర్వవర్ణాశ్రమాచార సరణినిలిపి
తేజరిల్లిననిన్నును తింపదరమె
బుధజనోల్లాస ఆచంట పురనివాస
భక్తజనపాల మదనగోపాల బాల. ౯

సీ. ఉద్ధవకౄరాంధక కోగ్రసేనానక
దుందుభులోక చెంత దొడరి మెయు
సాంబసారణగద చారుదేష్ణాదిక
మారవారములొక్క యొరజేర
కోసల సృంజయ కురుమత్స్య పాంచాల
కేకయులొక వంక కేరికొల్వ

సరిగద్దియలబలఁ సాత్యకుల్సేవింప
రత్నరంజితసుధర్మాంతరమున

గీ. నీవు పేరోలగంబునఁ నీవి దేవ
వరసుతునితోడ భాగించుఁ వగ దలంతు
బుధజనోల్లాసఆచంట పురనివాస
భక్తజనపాలమదనగోపాలబాల. 9

సీ. శయ్యనా య్యనకల్మి తొయ్యాలి నెరజిల్లు
వలిపెపయ్యెద చెంగు వగ బెనంగు
కేల్దమ్మి మరలింపఁ గేలాచనంబన
నా వెన్కపుకనాక ఁలాపిరుంద
చిందఁగా చక్రమా చెంటకొనధను
వాయిదగదయుసా యాతుదలను
విహగవరసురమును లావలవలరాయ
డాపైనిస్సైన్యశుఁ పరుగు దేర

గీ. మకరిమడియించి రివరు మనిచి సురలు
విరులవానలుఁ గురియింపఁ వెలసితౌర
బుధజనోల్లాసఆచంట పురనివాస
భక్తజనపాలమదనగోపాలబాల 9

సీ. అడవులపాండవు లిడుములుఁ బడువేళ
కురుపతిపోధన కుత్సితమున

నొకనాఁడుదూర్వాసుఁ డేఁగిననేకసహస్ర
శిష్యప్రశిష్యులఁ జేరికొల్వ
చనిధర్మజునిగాంచి సరసపదార్థసం
పన్నమైనుతిగన్న యన్న మొసఁగు
మన్నమిన్నాఁగిమీఁదఁ గన్నసనొరిగిన
వన్నెయాతఁడుమిన్నకున్నతరిని

గీ. ద్రౌపదీదత్తశాకమాత్రము భుజించి
భోజ్యపూర్ణతధర్మజుఁ బ్రోచితౌర
బుధజనోల్లాసఆచంటపురనివాస
భక్తజనపాలమదనగోపాలబాల

సీ. దురముననభిమన్యుఁ దునుముపిఱుందన
వడఁబుడిశోకాగ్నిఁ వందికుంది
మఱునాఁడు సైంధవుఁ మడియింతుఁగానిచో
నగ్నిలోఁ బడువాఁడ ననుచుఁ బ్రతిన
బూనిననారేయి సూనవితానత
జానుప్రాజతనొందు వానిఁగూడి
కైలాసగిరికేఁగి గనుశర్వునుతియించి
పాశుపతంబీయఁ బనిచి దేవ

గీ. వరకుమారుని చేసింధుఁ వసుమతీశు
మడియఁగాఁజేసి యర్జునుఁ మనిచితౌర

బుధజనోల్లాసఆచంటపురనివాస
భక్తజనపాలమదనగోపాలబాల. 99

సీ. పరమపూరుషవరపరమేశపరమాత్మ
పతితపావననామపద్మనాభ
పన్నగేశశయానపతగనాయకయాన
పశుపతిసన్మిత్రపద్మనేత్ర
పాపలతాదాత్రపావనచారిత్ర
పాండవపాలపార్థసూత
పైలపరాశరపర్వతపావక
పంచశిఖార్చితపాదపద్మ

గీ. పాకశాసనపరమేష్ఠిపఠితనామ
పుండరీకవిలోచనపుణ్యపురుష
బుధజనోల్లాసఆచంటపురనివాస
భక్తజనపాలమదనగోపాలబాల. 100

సీ. తీరైనకస్తూరితిలకంబుగలవాని
జిలుగుడాలిదువ్వలువవాని
మకరకుండలువామలయుచెక్కులవాని
డంబైనమణికిరీటంబువాని
నిందీవరచ్ఛాయనీనుదేహమువాని
తలిరులగెల్వుపాదములవాని

శంఖచక్రగదాసిశార్ఙ్గనామకదివ్య
సాధనకరపంకజములవాని

గీ. మానసాంభోజకర్ణికామధ్యమందు
గనెదనినుభీష్ముడవసానకాలమందు
బుధజనోల్లాసఆచంటపురనివాస
భక్తజనపాలమదనగోపాలబాల. 1

సీ. మరకతశ్యామంబు • సరసిజనేత్రంబు
మకరకుండలగండ • మండితంబు
దివ్యరత్నప్రభా • దీప్తకిరీటంబు
సురుచిపీతాంబర • శోభితంబు
మందస్మితాపాంగ • సుందరవదనంబు
కుందకుట్మలనిభాం • కురరదంబు
కంకణకేయూర • కౌస్తుభోపేతంబు
శంఖచక్రగదాశరాసంయుతంబు

గీ. నైననీరూపుగన్నుల • హర్షమెసగ
గాంచగలభాగ్యమెన్న • డుగలుగునొక్కొ
బుధజనోల్లాసఆచంటపురనివాస
భక్తజనపాలమదనగోపాలబాల. 1

సీ. గంగదుత్తుంగవిహంగపుంగవతురం
గంబుపైనెక్కినాకంబుకేగి

శంపలసొంపు నణంపు నింపు నిలింప
చెంపకామోదలు ఘుమంపవిరుల
నందనమందు మిళిందబృందంబుల
నందమోమందార మందిబెరుక
నందందవినుచు పురందరుండాగిదాక
చిందరవందర జేసివాని

గీ. సత్యభామామనోహర సౌధవాళి
కేళికావనినాటితి బాళిమీర
బుధజనోల్లాస ఆచంట పురనివాస
భక్తజనపాలమదనగోపాలబాల 10

సీ. రాణించు జాళువా రాయంచపనిగొనె
నాకావిపావడ జోకగట్టి
మగరాకళాశిగీ సొగసునాయుగ్వాజు
బందులుసందిట నందమొంద
పైఠాణికంచల బల్మిగ్రిక్కిరిసిన
గబ్బిగుబ్బలయందుఁ గానుపించ
నింమకసరిగంచు పంచజారించివం
చించిరాత్రించర సంచయాముల

గీ. ముంచి మోహాబ్ధిలో సుధబంచి సురల
కంచితంబుగ నొసగుని న్నెంచదరమె

బుధజనోల్లాసఆచంట♦పురనివాస
భక్తజనపాలమదనగో♦పాలబాల. 10

సీ. విశ్వవిశ్వంభరా♦విభులదోడుగ గౌరి
సేనలలో కురు♦క్షేత్రమునకు
కురుపతిధర్మముల్♦గూడినతరితదు
భయసైన్యములమధ్య♦భాగమందు
తేరుకవ్వడినిల్పి♦తేరిపారగజూచి
బంధుసోదరసుహృ♦ద్భాగినేయ
ముఖులజంపగనోడి♦మోహవార్ధిమునింగి
ధనురాదిసాధనో♦త్కరము విడువ

గీ. విశ్వరూపంబుజూపించి♦విజయునకును
నాత్మవిద్యావగతి మోహ♦మణచితౌర
బుధజనోల్లాసఆచంట♦పురనివాస
భక్తజనపాలమదనగో♦పాలబాల. 11

సీ. బలశాసనోపల♦ఫలకోమలకిరుచి
మూర్తివాడురుకళా♦స్ఫూర్తివాడు
కౌస్తుభవనమాలి♦కావిరాజితమైన
గోమువాడెలనవ్వు♦మోమువాడు
కరుణాకటాక్షవీ♦క్షావళిననదల
నేలువాడిరుదోయి♦కేలువాడు

వీడెకృష్ణుడు రాజవీధినే తెంచెను
రా రెచూడటంచు రాజముఖులు

గీ. నోలిమధురాపురంబున నొకరికొకరు
జూపునీరూపు నెన్నడుజూచువాడ
బుధజనోల్లాసఆచంటపురనివాస
భక్తజనపాలమదనగోపాలబాల. 10

సీ. అజగరగజరాజయానలు వేవేల
విధములవినుతించి విభునిప్రాణ
వితరణమొనరింపవేయని మొక్కిన
కరుణారసస్ఫూర్తి గడలుకొనగ
కాళియుందందసూకశిరో నటనగు
చాలించినయమార్గసరణినిల్పె
జలధికాతపుబుచ్చి జనయువతి మొదలగు
వల్లవీజను లెల్లనుల్లసిల్ల

గీ. సుజనుగాపించి కాళిందిసురలువిరుల
వానగురిపించివినుతించవరలితౌర
బుధజనోల్లాసఆచంటపురనివాస
భక్తజనపాలమదనగోపాలబాల. 10

సీ. సరసయామునతట సాలశీతలతరు
ఛాయలందరుగూడి చద్దిబువ్వ

భుజియించుతరిదరిఁబాసగుపచ్చికపట్ల
కసవులుమెసవులేఁగలనుకుఱ్ఱ
లనుకమలాసనుఁడనువునఁగొనిపోవ
గనివారిపోలికఁగన్నువెన్ను
కాలుముకే.. నుకరములుశిరములు
ముక్కులుజెక్కులుఁమోముఁగోము

గీ. మెడలుతొడలును తల్లులఁకడురువేడ్క
మించనెంచివిరించివగఁచించితౌర
బుధజనోల్లాసఆచంటఁపు నివాస
భక్తజనపాలమదనగోఁపాలబాల.

సీ. నిద్దంపుటద్దంపుటుద్దిచెక్కుటమగ
మానికంబులపాగలూనిమెరయ
జిగికడానిమెరుంగుఁజిల్గుదుప్పటీరంగు
మొయినల్లఁబ్బుకుఁమెరుగుగాఁగ
గాంగేయశరవిద్ధగాత్రుడవైనీవు
కిన్కతోసుడివాలుకేలబూని
యురదంబువెసడిగ్గియరిగెడుఁతెరినరు
డడ్డమైవలదంచుఁననునఝుంప

గీ. విడుపునీనినిదునుమాడిఁవిజయమిత్తు
పదరవలదంచుఁబార్థునిఁబల్కితౌర

బుధజనోల్లాస ఆచంటఁ బురనివాస
భక్తజనపాల మదనగోపాలబాల

సీ. వాలువాలుగమీలఁ డాలుడాలుగ జేయు
జాలుజాలున మించుఁ వాలుకన్ను
గవతోడపలబడ్డఁ కవజక్కవలవలె
వలుదచన్గవపైటఁ వలను జెలగ
వ్రజరమణీమణీఁ హారముతీరము
జేరిచీరలు వెట్టిఁ సీరుసారగ
పొంచి నీవని వొంగిఁ లించి చెట్టెక్కిన
గాంచియీపనిమాచిఁ గాదుమాందు

గీ. కూలములో సంగిమమ్మెలుఁ గొనుమటన్న
నెట్టకేలకుదయచేలఁ లిచ్చి[illegible]ర
బుధజనోల్లాస ఆచంటఁ బురనివాస
భక్తజనపాల మదనగోపాలబాల.

సీ. కడలినడుమ విశ్వఁ కర్మ రచించిన
ద్వారకయన్పేరఁ దనరుపురిని
వెలదులబదియారు•వేలనూటెనమండ్ర
బరిణయమైకూడిఁ పదుగురేసి
కొడుకులనొక్కొక్కఁ కువలయనేత్రికి
గనిపెక్కురూపులఁ గలయికలను

ఎనసి నూటిరువదేఁ డేడులు బహువిధ
విభవసమృద్ధులఁ బెలసి దుష్ట
గీ. శిక్షయు నుశిష్టజనరక్షఁ జేసినట్టి
నిన్నుఁ గొనియాడఁ దరమె వాగీశునకైన
బుధజనోల్లాస అచంటపురనివాస
భక్తజనపాలమదనగోపాలబాల

సీ. నగధరవనరుహనయన మునివినుత
కటితటవసులలితఁ కనకవసన
కరివరశుభకరఁ కరవనరుహదర
విలసితతరుచింతులితముదిర
దశశతనయనసుతసఖనరకహర
కవిజనమధుదినఁ గరుడగమన
నరగజరిపుతనుధర ముఖరముఖసుర
రిపుధరభిదురభరతసుకరుణ
గీ. వితతసురగణనుతగుణ విమలచరిత
విషధరవరశయన సుమవిశిఖజనక
బుధజనోల్లాస అచంటపురనివాస
భక్తజనపాలమదనగోపాలబాల.
సీ. సర్వచరాచరసంయుత బ్రహ్మాండ
ఖాండముల్ బొజ్జలోఁ బరిఢవిల్ల

సకలలోకంబులుఁ జలమయంబుల జేసి
బాలుడవై వటపత్రమందు
యోగనిద్రాముద్రఁ నొగిబవ్వళించిన
నీమోవిలగోలిమైఁ నీలకంతు
డానందకాననాఁథ్యస్తశూలాగ్రుడై
బచరించుతాండవఁభద్రరీతి
గీ. గనుచుకరమునపదమాస్యంకమలమందు
నిలిపియేకాకివై భళిఁ నెగడితౌర
బుధజనోల్లాసఆచంటపురనివాస
భక్తజనపాలమదనగోపాలబాల. 11
సీ. తల్లిదండ్రులవీడిఁ డైతనుదిగనాడి
గోవాళ్ళమూకలఁ గోర్కెగూడి
మత్తిలితొత్తునుమరిగివిత్తంబులు
తెక్కలితనమునఁ దెచ్చిపెంచి
పదుగురకొడుకులఁ బడసినపాపుడు
ఖలుడజామిళుడంత్యఁ కాలమందు
నారాయణాయనిఁ నందనుబిల్వంగ
నిహేతుకపుకృపఁ నివ్వటిలగ
గీ. కాలకింకరులనుబారఁ దోలిసాగి
సంచయప్రాప్యమోక్షమొసంగితౌర
బుధజనోల్లాసఆచంటపురనివాస
భక్తజనపాలమదనగోపాలబాల 11

సీ. పత్రపాత్రలు చేత బట్టి బొట్టెలు బట్టి
పట్టెడన్నము మాకుఁ బెట్టుడనుచు
మలమల మాడంగ మః నోర్వజాలక
వినితల్లిదుర టిల్లి విభుని జేరి
మిన్నక మీరిటు లున్న నేమగు నన్ను
మన్నించి వెన్నుఁడు చిన్ననాఁట
నెచ్చెలియని మున్ను ముచ్చటించెదరు మీ
రరిగిన గనిక నికరము మీర

గీ. సంపదలొసంగు నని పంప జనికుచేలు
డటుకు లిడినంత సిరు లిచ్చి యని చితౌర
బుధజనోల్లాస ఆచంట పురనివాస
భక్తజనపాల మదనగోపాలబాల.

సీ. కావిర్ఝురీవ్రజ ఖానికి నేరాల
వగవల్యారింగులు వారగట్టి
వలకేలితోత్రమ వ్వాలికేలఖడ్గము
లుంచి నూవులనద లించి యస్త్ర
శస్త్రసంధానమోఁక్షణవిచక్షణతన
క్షీణులౌశాత్రవ క్షితిపతతుల
నాలోకమాత్రనఁ హతజీవితుల జేసి
రథవరూఢమున విభ్రాజమాన

మదన గోపాలశతకము.

గీ. మూర్తి వెలుగొందర హిజయ స్ఫూర్తి కీర్తి
దనర జేసితివౌర నర్జును నిభువిని
బుధజనోల్లాస ఆచంట పురనివాస
భక్తజనపాల మదనగోపాలబాల

సీ. అపరంజి జిగిచాయ లరు నిద్దానిగ్గు
మొగ్గ పావడ జగ్గు ముగ వుజూప
మంచు క్రొమ్మించు పై సంచరించు వితాన
సరిగంచు పంచ మై సంచు బొదువ
పురి రాచ చిగురాకు బోడులు దోడురా
దాదాల దళవాయి దండు గొల్వ
రాయంచ నడినొక్క రామ చక్కె దండను
గుబ్బలి రాచూలి గొల్చు వచ్చు

గీ. తరని మాగధ శిశుపాల దంతవక్త్రి
పౌండ్రకులదోలి రుక్మిణి బడసితౌర
బుధజనోల్లాస ఆచంట పురనివాస
భక్తజనపాల మదనగోపాలబాల.

సీ. చలమనీషుడ దుష్ట చరితుడ మత్తుడ
పాపుడ మన్మథ పరవశుండ
ఖలుడ నీచుడ మిత్ర ఘాతినిద్రోహిని
కూరిరుడ లోభిని కుత్సితుడ

మందబుద్ధినివావిఁమాలినవాడను
కోపినిచపలుడఁకుటిలమతిని
నిర్దయుండనుక్రోధనిరతుండచోరుడ
పరధనాసక్తుడఁఘాతకుండ

గీ. వెతకిబ్రహ్మాండమునపాపివీనికంటె
నెన్నలేడనిదయవింతఁనేవలెను
బుధజనోల్లాసఆచంటఁపురనివాస
భక్తజనపాలమదనగోఁపాలబాల.

సీ. ద్రోణిబాణానలఁదాహభయభ్రాంతి
జనిజనార్దనుగనివినయమెసగ
బ్రణమిల్లినల్లనఁచెల్లెలికోడల
నల్లుడుదురమునఁజెల్లెనుల్ల
మునదయమల్లడిఁగొనదల్లడిల్లెడు
గర్భంబుగావలెఁకమలనయన
యంచునుత్తరవేడనంగుష్ఠమాత్రశ
రీరుడవైసహస్రారమమర

గీ. కరమునధరించికరవహ్నిఁకణకమాని
గర్భసంరక్షజేసినఁఘనుడవౌర
బుధజనోల్లాసఆచంటఁపురనివాస
భక్తజనపాలమదనగోపాలబాల

సీ. అడవులనిడుములఁబడుపాండవేయుల
కడపటవసియించిఁగాచినావు
పడరానిబాధలఁబడిబడిబడలిన
నెన్నఁడో ప్రహ్లాదుఁ నేలినావు
కారాగృహంబులఁగాసినొందినతలి
దండ్రులనెప్పుడోఁదలచినావు
వేయువత్సరములుఁవెతలవేసటబడి
పొక్కుడుకరిరాజుఁబ్రోచినావు
గీ. గానిదురవస్థగల్గుతఁక్షణమెవచ్చి
యెవరినేలితివో కృపఁనెఱుగఁజెపుమ
బుధజనోల్లాసఆచంటఁపురవాస
భక్తజనపాలమదనగోఁపాలబాల  12

సీ. సజలనీలాంబుదఁశ్యామఁకోమల
కాయయోగీంద్రయనిఁకాయగేయ
శ్రీరమణీమణీఁచిత్తకాసారక
హంససుధాకరోఁత్తంసశంస
మణిమయకుండలఁమండితగండవి
లాసభక్తార్తిఁనిరాసహాస
కోటిసూర్యోజ్జ్వలఁత్కోటీరభాసిత
మస్తచక్రాంకితఁహస్తశస్త

గీ. భక్తజనపోషపరితోషపరమపురుష
శ్రితజనాధారమునివారనుతవిహార
బుధజనోల్లాసఆచంటపురనివాస
భక్తజనపాలమదనగోపాలబాల.

సీ. తల్లియుతండ్రియుదైవంబుగురువును
పతియునుగతియును బుత్రుడు దెరువు
ప్రభువునుసఖుడును బ్రెగ్గడతోడను
నెమ్మదినీవనినమ్మినెమ్మి
తృటికాలమైనను ధృతినెడబాయక
వర్తించుయాదవవరులకెల్ల
వారికినన్యోన్యవైరానుబంధంబు
బుట్టించివారల బొలియజేసి

గీ. సచ్చిదానందమూర్తివై సంచరించు
నీకుపక్షవిపక్షముల్ నెరయగలవె
బుధజనోల్లాసఆచంటపురనివాస
భక్తజనపాలమదనగోపాలబాల

సీ. రక్షకరహేతుల రక్షించుటకునీవు
రాజువంచుపురాణరాజయోగి
గణముగ్గడింపంగ కడునమ్మిగోవింద
కమలాక్షమాధవ కావుమంచు

నీకథల్ బాడుచుఁ నీచరిత్రలువించు
నీదాసజనగోష్ఠిఁ నెగడినిన్నె
కానియన్యమెరుంగఁ కలనై ననుబ్రోవ
విధినీకునిను వేడఁ విధియెనాకు

గీ. గాకననుబ్రోవ పెరవారుఁ గలరెయహహ
కలయబచ్చలికేలయ్యెఁ కందదురద
బుధజనోల్లాస ఆచంటఁ పురనివాస
భక్తజనపాల మదనగోఁపాలబాల. 12

సీ. భోజకన్యాముఖాంభోజవిభాకర
సత్యభామాకుచశైలముదిర
జాంబవతీచిత్తసారససారంగ
లక్ష్మణాయౌవనారణ్యదంతి
మిత్రవిందామనోమృగవిలాసాహర్య
భద్రాసతీదృగుత్పలశశాంక
తపనసుతానవతనులతాతాపింఛ
వరసుదంతాభీష్టవనవసంత

గీ. షోడశసహస్రశతసంఖ్యాసుందరీని
కరమనోశుకపంజరకాంత దేవా
బుధజనోల్లాస ఆచంటఁ పురనివాస
భక్తజనపాల మదనగోఁపాలబాల. 1

సీ. అలకుచేలుడగాను౹అటుకులిచ్చిమహేంద్ర
పదవిభవంబంది౹పరిఢవిల్ల
పాయకుండనుగాను౹భక్తిభూషలొసంగి
సర్వసంపదలను౹సంగ్రహింప
శృతదేవుడనుగాను౹నుతినమస్కృతులచే
సొరిదికైవల్యంబు♦చూరగొనఁగ
విదురుండనేగాను౹విందుజేసిభజించి
చిరతరోభయసౌఖ్య♦సిద్ధిగనగ

గీ. ఏవిధంబునగరుణరా౹సేవజేయ
గలనునిర్హేతుదయనేల వలెనుగాని
బుధజనోల్లాసఆచంట౹పురనివాస
భక్తజనపాలమదనగో౹పాలబాల 125

సీ. కట్టంగనల్లని౹పుట్టమన్నకొసంగ
కళుకుబంగరువల్వ౹గట్టినావు
యన్నకురోకలి♦యాయుధంబుగనిచ్చి
పటురథాంగమునీవు౹బట్టినావు
తాడిసిడంబన్న౹తరపుగనొనరించి
ఖగరాడ్ధ్వజంబీవు౹గాంచినావు
తారతమ్యంబెంచి♦తగవుబెట్టకయుండ
సీధువుద్రావంగ♦జేసినావు

గీ. అన్నదమ్ములభాగంబులనువుపరుప
మిమ్ము నంగన ధనధాన్యసమృద్ధిగాదె
బుధజనోల్లాస ఆచంటపురనివాస
భక్తజనపాల మదనగోపాలబాల. 126

సీ. మకరిచేకరిరాజు చిక్కుపడి విక్క-
మొరబెట్ట రక్షింప నరిగినావు
తండ్రిబాధలకోడి దనుజాత్మజుడు జూడ
స్తంభంబులో నిల్వ తలగినావు
వరపరీక్షకు తలకు కర మిడువృకుగని
డాగు శంభుని గనేగినావు
సోమకాహృతశ్రుతిస్తోమ మబ్జజు జేచ
సత్యలోకవాసునకు జరిగినావు

గీ. పలుకవే కృష్ణగోవింద పద్మనాభ
యనుచు మొరబెట్ట వైకుంఠమందునున్న
బుధజనోల్లాస ఆచంటపురనివాస
భక్తజనపాల మదనగోపాలబాల. 127

సీ. మరికిబట్టిన బాధ మాన్పుచుంచునుతించు
కరిరాజుగాచుట కల్లగా

కరుణగుచేలునిఁగనిఘనసంపత్తి
మిగులంగనిచ్చుటమిథ్యగాదు
కురుపతిద్రౌపదికోకలువిప్పింప
లలిచేలలిచ్చుటశక్తిగాదు
మనుజసింహాకృతిజనకునిజంపిత
త్సుతునిరక్షించుటసున్నగాదు

గీ. యేమిసేయుదునాభాగ్యమేమొకాని
వేయువిధములవినుతింపవినవుకనవు
బుధజనోల్లాసఆచంటపురనివాస
భక్తజనపాలమదనగోపాలబాల 1¿

సీ. కమలాక్షకల్పవృక్షముగల్గియుండగా
కామితార్థములకుఁకాంక్షలేల
సామజవరదచింతామణియుండంగ
కోర్కులకైయాసగొనగనేల
దానవాంతకకామధేనువుగల్గమ
నోరథసిద్ధికినుడువలేల
వనజనాభామృతవారాశిగల్గంగ
నజరామరత్వసిద్ధాంతమేల

గీ. ననుచు ధైర్యసమగ్రత ననలఁగనన్ను
వంచన మొనర్చనిసుమంత వల్లలేదు
బుధజనోల్లాసఆచంటపురనివాస
భక్తజనపాలమదనగోపాలబాల 129

సీ. యమభటులు ఉద్భటత మగ దాఖడ్గము
గ్గరముసలాది సాధనములు గొలయు
చండమార్త్కుఁ డాక్రమించుచు ముప్పున
ముందరనిల్వ నా మొఱాలనీవు
కరములశంఖచక్రములు శోభిల్లంగ
గరుడవాహనమెక్కి కౌస్తుభంబు
వనమాలసిరియురమున వెలుఁగొందంగ
సనకాదిమౌనులు సన్నుతింప

గీ. కుముదనందసునందులు గొల్వ వత్స
వచ్చితి నటంచు సెలవీయవలెను సుమ్ము
బుధజనోల్లాసఆచంటపురనివాస
భక్తజనపాలమదనగోపాలబాల. 1

సీ. విశ్వేశ్వరుండవు విశ్వంభరుండవు
విశ్వగురుండవు విశ్వగుడవు
విశ్వోద్భవస్థితివిలయకరుండవు
విశ్వవేద్యుండవు విశ్వదుడవు

విశ్వదూరుండవు విశ్వకరుండవు
విశ్వాత్మకుండవు విశ్వుడవును
విశ్వరూపుండవు విశ్వమయుండవు
విశ్వసాక్షివి విశ్వ విభుడవీవు

గీ. విశ్వభరణుండవనినిన్ను విశ్వసించి
నాడరక్షింతువనిచాల నమ్మినాడ
బుధజనోల్లాసఆచంట పురనివాస
భక్తజనపాలమదనగో పాలబాల. 131

సీ. సర్వేశ్వరుండవు సర్వజ్ఞమూర్తివి
సర్వతోముఖుడవు సర్వగుడవు
సర్వంబునీయందు సర్వమందునవీవు
సంచారమొనరించు సర్వదుడవు
సర్వనియంతవు సర్వసంధాతవు
సర్వవ్యాపకుడవు సర్వ సముడవీవు
సర్వనిర్ణేతవు సర్వచరాచర
సాక్షివి సర్వసంస్థానకరుడ

గీ. వహహా సర్వసముద్భవ సర్వహరుడ
వనుచు మదినెంతుపంకేరుహాయతాక్ష
బుధజనోల్లాసఆచంట పురనివాస
భక్తజనపాలమదనగో పాలబాల 132

సీ. పాలమున్నీటిరాఁ బట్టిపేరెదఁ గుల్క
కడలిఁబుట్టినకెంపుఁ గళలు జిల్క
మొసలిపాపోఁగులఁ మొల్కనిద్దానిగ్గు
తళ్కులేఁజెక్కుటద్దములఁ బొదల
సుడివాలువలమురిఁ యడిదంబు గదవిల్లు
కైదువుల్ కరములఁ గైదుమెరయ
పసిమికొంబసిడిదుఁ ప్పటిరంగుగొనబారు
నల్లనిమేనిపైఁ నుల్లసిల్ల

గీ. నక్కటికమూనిపక్కిరాఁ జక్కినెక్కి
జాగుసేయక దర్శనఁ మీఁగదయ్య
బుధజనోల్లాస ఆచంటపురనివాస
భక్తజనపాల మదనగోపాలబాల . 13

సీ. దిశలుకర్ణంబులుఁ శశిసూర్యులక్షులు
నీరంబుశుక్లంబుఁ నింగిశిరము
శ్వాసనంబునూర్పులుఁ జలధులుజఠరంబు
పవనాప్తుఁ డాస్యంబుఁ దివము నాభి
నదనదీచయములుఁ నాదసమూహముల్
కాలంబుగతిసుధాకరుడుమనము
శైలంబులస్థులుఁ జలదముల్ కచములు
ధర్మంబుహృదయమైఁ దనరునట్టి

గీ. నీదురూపము శాశ్వతానిరుపమాన
నిత్యపరతత్వశివమన నెగడుగాదె
బుధజనోల్లాసఆచంటపురనివాస
భక్తజనపాలమదనగోపాలబాల. 134

సీ. ధారుణీతరుణికిదత్తకాంచనరత్న
శోభితంబైనచేర్చుక్కరీతి
గౌతమీకృష్ణాపగామధ్యనాచంట
యస్వైరవిఖ్యాతినలరుపురిని
వెలకొన్నపద్మవకులమునమేకాన్వ
యాబ్ధికిరాకాశశాంకుడనగ
దనరునాగయ్యతత్పత్నికినారీమ
తల్లిచెల్లమ్మకుతనయులెన్న

గీ. ముప్వురందగ్రజుండనుబుధహితుండ
బౌపనాఖ్యుడనర్పింతుపద్యశతము
బుధజనోల్లాసఆచంటపురనివాస
భక్తజనపాలమదనగోపాలబాల 135

సీ. క్ష్మారమణీమణిమస్తకవిన్యస్త
మహితరత్నప్రభామంజువితత
భూషణాయితగతిపొలుపొందునాచంట
పురమునపాదసంభూతజాతి

నలరుమేకాన్వయుకకలశవారాశ్యబ్జ
నాగయ్యచెల్లమకనంగనొప్పు
నిరుపురకానందకకరముగానగ్రసూ
నుడబావనాఖ్యతకబొడమినాడ

గీ. పరగనుర్వీసుపర్వసుపర్వచరణ
వనజపూజావినిర్మలకవర్తనుండ
బుధజనోల్లాసఆచంటపురనివాస
భక్తజనపాలమదనగోపాలబాల. 136

సీ. శాలివాహనశకకసంవత్సరములలో
భూతగజాచలకశీతకరణ
సంఖ్యాకదుందుభికసంవత్సరాశ్వీజ
సితపక్షపంచమీకచిత్రభాను
దినమందుభవదీయకదివ్యపాదాపితా
మతిశతకంబునేకనతులభక్తి
గూర్చితినెందాకకవసుధరకూర్మకులాల
కుంభికుంభీనసకకోకకుముద

గీ. బంధులుండురునందాకకభవదపార
కరుణనిదియొప్పుగాతసత్కవులసభల
బుధజనోల్లాసఆచంటకపురనివాస
భక్తజనపాలమదనగోకపాలబాల. 137

సీ. ఆచంటపురవర • మాలయంబుననున్న
గోపాలగోవింద • గోపబాల
గోవర్ధనోద్ధార • గోగణరక్షణ
విజ్ఞాపనము జేతు • వినగదయ్య
భక్తినే జేసిన • పద్యశతంబిది
వినివ్రాసిచదివెడు • జనులకెల్ల
పుత్రమిత్రకళత్ర • భోగభాగ్యైశ్వర్య
ధనధాన్యకరిహరి • ధామహేమ

గీ. భూషణంబులిహంబున • బొసగనొసగి
యంతమున ముక్తిదయ జేసి • యరయుమయ్య
బుధజనోల్లాస ఆచంట • పురనివాస
భక్తజనపాలమదనగో • పాలబాల. 13

సీ. పుట్టమెట్టలబుట్టి • పొగడొందువారల
హోళికాళులసేవ • నెసగుచున్న
వారలపదములు • వలనొప్ప సేవించి
పగలురాత్రిరి వెల్గు • బరగు[illegible]రి
నామముల్ పూనిన • యామహామహులను
భాగవతంబును • భారతంబు
తెనుగుబాస యొనర్చి • తేజరిల్లినవారి
నుతియించియుద్యత • నులకు మ్రొక్కి

గీ. శతకమొక్కటిభవదీయ ♦ చయణములకు
జేతునపిఁ ంతుదీనిని ♦ చిత్తగించి
బుధజనోల్లాసఆచంట ♦ పురనివాస
భక్తజనపాలమదనగో ♦ పాలబాల. 139

మదనగోపాలశతకము.

సంపూర్ణము.

## శ్రీరాములు.

శ్రీరామరామ। సర్వసుపర్వసమేత శతానందప్రార్థితరామ। కష్టదుష్టదైత్యదానవ సంఘాత కల్పిత భూభార నివారణావతరణరామా। రవివంశపవిత్రరామ। మనువంశకేతోరామ। ఇక్ష్వాకువంశప్రభరామ। కకుస్థకులతిలకరామ। రఘురామ। రాఘవరామ। రఘువంశపయోనిధిసోమరామ। దశరథరాజనందనరామ। దయానిధేరామ। దాశరథేరామ। పంక్తిరథాగార పరిష్కార హారిన్మహేరామ। కౌసల్యానందవర్ధనరామ। కౌసల్యాగర్భరత్నాకర పరిపూర్ణచంద్రరామ। కౌసల్యాగర్భశుక్తిముక్తామణేరామ। కౌసల్యాసుకృత వ్రాతకల్పప్రసవప్రాదయరామ। భరతలక్ష్మణశత్రుఘ్నాగ్రజరామ। గాధేయమాసింధానుగతరామ। తాటకాప్రాణహరణరామ। కామాశ్రమప్రవేశరామ। సిద్ధాశ్రమప్రవేశరామ। సుబాహుమత్తమాతంగ సంహారవరకంఠీరవరామ। మారీచమదభంగరామ। తదనుచర రాక్షసానీకనిషూదనరామ। కౌశికమఖ సంరక్షకరామ। జనకయాగావిలోకన కుతూహలసమేతరామ। గౌతమీసతీ శాపవిమోచకపదరజోలేశరామ। అహల్యావినుత చరితరామ। శతానంద జననీపూజిత చరణారవిందరామ। హరిచాపఖండనరామ। సీతాపాణిగ్రహరామ। భూపుత్రీకళత్రరామ।

జనకజాజానేరామ। జానకీరమణ రామ। మైథిలీవల్లభరా
మ। వైదేహీప్రియరామ। అవనిజాప్రాణనాథరామ। జ
నకభ్రాత చరణారవిందరామ। పరాక్రమపరాజిత భార్గవ
రామరామ। అయోధ్యాపుర ప్రవేశరామ। పితృనియో
గాంగీకృత వనవాసరామ। సుమంత్రబోధిత రథారూ
ఢరామ। తమసాతీరగతరామ। గుహపూజిత చరణార
విందరామ। గుహవినుతచరిత రామ। తీర్ణగంగాప్రవాహ
రామ। గుహానీతవటక్షీరనిబద్ధ జటామకుటాభి రామరా
మ। భరద్వాజాశ్రమ ప్రవేశరామ। భరద్వాజపూజిత
చరణారవిందరామ। భరద్వాజవినుతచరితరామ। చిత్ర
కూటవిహారరామ। వల్మీకసంభవాశ్రమ ప్రవేశరామ।
వాల్మీకివినుత చరితరామ। వాల్మీకిపూజిత చరణారవింద
రామ। వాల్మీకిప్రదర్శితపర్ణశాలా ప్రవేశరామ। పితృ
మరణాకర్ణనాకులచిత్తరామ। తిలోదకప్రదాననిష్కృత్యా
ణరామ। భరతప్రార్థిత పునరాగమనరామ। పాదు
కాదాన సంతుష్టభరతరామ। కాకాసుర మదహరణ
రామ। దండకవనగమనోద్యమ సమేతరామ। అత్రి
మునీంద్రాశ్రమప్రవేశ రామ। అత్రిపూజితచరణారవిం
దరామ। అత్రివినుతచరితరామ। అత్రిఛాత్రదర్శిత దండ
కవనమార్గరామ। విరాధవధపండితరామ। విద్యాధరరా
జవినుత చరితరామ। విద్యాధరరాజపూజిత చరణారవిం

దరామ। విద్యాధర రాజమోక్షప్రదాయక రామ। శర
భంగాశ్రమప్రవేశరామ। శరభంగవినుత చరిత రామ। శ
రభంగపూజిత పాదారవింద రామ। శరభంగ దత్త
తపఃఫలపరిగ్రహరామ। దర్శనానందిత దండకవనవాసి
మునినివహరామ। మునిజనప్రార్థనా విలోకిత స్వాము
నిజనాశ్రమ ప్రవేశరామ। తత్తదాశ్రమాంతరవాసి భూ
తకరోటినీ కరకీకస ప్రకర విలోకనవిస్మిత చిత్తరామ।
మునిజనాభయప్రదాయక రామ। అశేష రాక్షసానీక
నిబర్హణ సంధాసమేతరామ। సుతీక్ష్ణాశ్రమ ప్రవేశరా
మ। సుతీక్ష్ణవినుతచరితరామ। సుతీక్ష్ణ పూజిత చరణార
విందరామ। అగస్త్యానుజాశ్రమ ప్రవేశరామ। అగస్త్యా
నుజవినుతచరితరామ। అగస్త్యానుజ పూజిత చరణార
విందరామ। అగస్త్యానుజ కృతాతిథ్యసంతోషిత స్వాం
తరామ। అగస్త్యాశ్రమప్రవేశరామ। అగస్త్యవినుతచరి
త రామ। అగస్త్య దత్త శరధి శరాసన చంద్రహాస
సమేతరామ। అగస్త్య నిర్దిష్ట పంచవటీ తీర నివాస
గౌతమీజలను స్నాకలితరామ। శూర్పణఖాకర్ణ నాశి
కాచ్ఛేదకరామ। ఖరదూషణాదిదుష్టనక్తంచరస్తోమధూ
మకేతువిజృంభణరామ। మాయామృగవిదారణవిచక్షణ
రామ। సీతావియోగ సమన్వితరామ। సీతాన్వేషణత
త్పరరామ। గృధ్రరాజమోక్ష ప్రదాయకరామ। యో

జనబాహు బాహువిచ్ఛేదకరామ। గంధర్వరాజవినుత చరితరామ। గంధర్వరాజపూజిత చరణారవిందరామ। విశ్వావసునిబోధిత శబరివిలోకనరామ। శబరిపూజితచరణారవిందరామ। శబరివినుత చరితరామ। శబరీకథిత సీతావృత్తాంతరామ। శబరీనివేదిత సుగ్రీవసఖ్యరామ। పంపాసరోవర తటగతరామ। ఋష్యమూకాద్రి ప్రవేశరామ। పటువేషకలిత హనుమత్సంభాషణ సంతోషిత స్వాంతరామ। సుగ్రీవసఖ్యాభినందితరామ। సుగ్రీవ ప్రదర్శిత సీతాభూషణ ప్రశ తరామ। సుగ్రీవకథిత వాలివిజయోదంతరామ। సుగ్రీవవినుతరామ। సుగ్రీవ పూజితరామ। సుగ్రీవఖేదాపనయన చతుర ప్రత్యయ ప్రదర్శకరామ। దుందుభిమస్తకోత్క్షేపకరామ। సప్తసాలవిచ్ఛేదకరామ। వాలినిషూదనరామ। తారాశోకనివారక తత్త్వబోధకరామ। వానరరాజ్య దానసంప్రీణిత సుగ్రీవరామ। ప్రవర్షణ గిరిగుహానివాసరామ। లక్ష్మణానేత విస్మృత సుగ్రీవాపరాధ క్షమాపణరామ। సీతాన్వేషణ ప్రహిత వానర వీర రామ। వాయు తనయ ప్రేషిత ముద్రికా ప్రదాన సంతోషిత సీతా స్వాంత రామ। వాత సుతానేత సీతా శిరో రత్న దర్శనానందితరామ। వాయుతనయకృత సముద్రతరణ లంకాదాహనాద్యాది రాక్షసనిన దాకర్ణనవిస్మితచిత్తరా

మ। సర్వవానర సేనాసమేతరామ। జలనిధితీరగతరా
మ। సాగరసముత్తారణ చింతాతత్పరరామ। శరణా
గతవిభీషణా భయప్రదాయక రామ। విభీషణవినుత
రామ। విభీషణ పూజితరామ। లంకారాజ్యాభిషేచనా
నందివిభీషణరామ।జలనిధిమదవిశోషణప్రవణబాణరామ।
చరణానతమూర్తి మజ్జలనిధిసన్నుతిచరితరామ। జలనిధి
దత్తమహారత్నోపాయనపరిగ్రహరామ। సాగరాభయప్ర
దాయకరామ। సేతుబంధనరామ। సముద్రతరణరామ।వా
నరసేనాసమాక్రాంతసువేలాచలరామ।ప్రహస్తకుంభని
కుంభ మహోదర మహాపార్శ్వదేవాంతక నరాంత
కాతికాయ మహాకాయ విద్యుజ్జిహ్వాగ్నివర్ణ ఖడ్గరోమ
వృశ్చికరోమ సర్పరోమాది దుష్టనిశాటనిషూదనరామ
కుంభకర్ణమదాంభోధిస్తంభన కుంభసంభవరామ రావ
ణప్రాణహరణరామ। లంకాసురసంహారరామ। అగ్నిప్ర
వేశ నిర్మల సీతాసమేతరామ। శతముఖ చతుర్ముఖ
పంచముఖ ప్రముఖ నిఖిలబర్హిర్ముఖవినుతరామ। సు
గ్రీవాంగద సుషేణాంజనేయాది వానరవీర పరివృతరా
మ।విభీషణాది దైత్యేంద్ర సమన్వితరామ। పుష్పకా
రూఢరామ।భరద్వాజాశ్రమ ప్రవేశరామ। దర్శనానం
దితభరతరామ। గోరీచకృతనందిగ్రామరామ। అయో
ధ్యాపుర ప్రవేశరామ। పౌరనారీజనవిలోచన చకోరపరి

పూర్ణచంద్రరామ। పట్టాభిషేకమహోత్సవానందితసర్వ లోకరామ। ధర్మమార్గప్రవర్తిత సర్వప్రజాసమూహరామ। అశ్వమేధాదియాగదీక్షితరామ। కుశలవజనకరామ। సమధికసామ్రాజ్యసంస్థాపితకుశలవరామ। అయోధ్యాపుర చరాచర మోక్షప్రదాయకరామ। వైకుంఠ వాసరామ। శేషశయనరామ। చక్రధరరామ। పాంచజన్య ధరరామ। రమామణి మనోహరరామ । అనంతగరుడ కుముద పుష్ప దంతవిష్వక్సేనాహ్వాననందసనంద సనకసనందన సనత్కుమార సనత్సుజాతాదిపార్షదవారితసమేతరామ। ప్రహ్లాద నారద పరాశర పుండరీక వ్యాసాంబరీష శుకశౌనక భీష్మదాల్భ్యాది పరమభాగవత సంఘాత సంస్తూయమాన చరిత్రరామ। భక్తరక్షకరామ। శ్రీరామాయన మోనమః॥

సంపూర్ణము.

శ్రీరామరామ। రామరామ। రావణారిరామ । రాక్షసాంతకరామ। రాజీవనయనరామ। రంజితగుణగణరామ రఘురామ। రాఘవరామ। శ్రీరామ। దశరథరామ। కోదండరామ। పట్టాభిరామ। సీతారామ।జానకీరామ। హరేరామ। అయోధ్యాపతేరామ। అచ్యుతరామ। అనంతరామ। కేశవరామ । కేవలరామ। నిత్యరామ । నిర్గుణరామ। సత్యరామ । సనాతనరామ । సర్వతోముఖరామ । స

ర్వేశ్వరరామ। సర్వజ్ఞరామ। శాశ్వతరామ । శాంత రామ! సౌమ్యరామ। అవ్యక్తరామ। అమృతరామ। అనాది నిధనరామ । ఆద్యంతరహితరామ । అఖిలాండకోటి బ్రహ్మాండనాయకరామ । అప్రమేయరామ । అమేయగుణరామ। అవ్యయరామ। ఆదిదేవరామ। పన్నగతల్పరామ। పరాత్పరరామ। పంకజలోచనరామ। పద్మనాభరామ । పరమపవిత్రరామ। పతితపావననామ రామ । పరంధామరామ । పరమ పురుష రామ । పర మేశ్వర రామ । పరమ దయానిధే రామ । పాంచజన్యధర రామ। పాపతమఃపతంగరామ। పరమేష్టిసన్నుతరామ। పాకశాసన వినుతరామ। పశుపతిమిత్రరామ । పుండరీకాక్షరామ । భువనసాక్షిరామ। పురాణపురుషరామ । పురుషోత్తమ రామ। పుణ్యరామ। సుబ్రహ్మణ్యరామ । హిరణ్యగర్భ రామ। హిరణ్యనాభరామ। పతకపతకేతనరామ। పాండవపక్షరామ। పార్థసారథిరామ । కౌస్తుభాభరణ భూషిత వక్షస్థలరామ। కమలనాభ రామ। కమలనయనరామ। కమలామనోహరరామ। కందర్పజనక రామ। కామితఫల దాయకరామ। కల్యాణగుణైక తానరామ । కరిరాజవరదరామ। కాకుస్థకులతిలకరామ । కౌసికి మఖసంరక్షక రామ। దీనరక్షరామ । దీనపోషకరామ । దీనబాంధవరామ । దీనశరణ్యరామ। దీనపరాధీనరామ । దీనదయాపర

మూర్తే రామ। దీనజనచింతామణే రామ। దీనకల్పక రామ। జయ రామ। జగదీశ రామ । జగజ్జాలవీక్షా దీక్షకటాక్ష వీక్షణ రామ। రామ రామ। రవికుల జలనిధిసోమ । రామ రామ। రాజకులరామ। రామరామ, రణరంగభీమ । రామ రామ। మామవ మేఘశ్యామ రామ । రామ రాఘవరామ । రామ రామ శ్రీరామరామరామ। నమోన్నమః॥